# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 197 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- ఆదివారం 14 జూలై 2024


## హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో తెరాస ప్రెస్‌మీట్




## సీఎం రేవంత్ వ్యాఖ్యలపై భగ్గుమన్న నిరుద్యోగ యువత..







# ఇంజనీరింగ్ కళాశాలలకు సాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధం: సీఎం రేవంత్

**హైదరాబాద్,జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**

ఇంజినీరింగ్ కళాశాలలకు సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి తెలిపారు. జేఎన్‌టీయూలో ఏర్పాటు చేసిన 'నాణ్యమైన ఇంజినీరింగ్ విద్య' కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు."దేశంలో మొదటి సారిగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశ పెట్టింది కాంగ్రెస్ పార్టీ. జేఎన్‌టీయూ పరిధిలో కళాశాలల నిర్వాహకులకు భుత్వ విధానం తెలియాలి. ప్రభుత్వ విధానాలు అందరికీ తెలిసే విధంగా ప్రస్తుత కార్యక్రమం ఏర్పాటు చేశాం. ప్రతి విషయంలో ప్రభుత్వ విధానం కీలకం. ఈ విద్యాసంవత్సరం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేకుండా చూస్తాం. నిరుద్యోగులను తయారు చేసే పరిశ్రమలుగా కళాశాలలు ఉండ కూడదు. అభివృద్ధి చెందుతున్న దేశానికి అత్యంత అవసరమైంది సివిల్ ఇంజినీరింగ్. కొన్ని కళాశాలల్లో సివిల్ ఇంజినీరింగ్‌ను లేకుండా చేసే విధంగా ప్రణాళికలు చేస్తున్నారు. కళాశాలల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులను కచ్చితంగా నడపాలి. ఈ కోర్సులు లేకపోతే దేశం ప్రమాదాన్ని ఎదుర్కొంటుంది.

### స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం..

గత సీఎంలు తీసుకున్న విధానాల వల్ల మనం ఐటీ, ఫార్మా రంగాల్లో ముందున్నాం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కోర్సులు ఉండాలి. ఫార్మా, ఐటీ తర్వాత ఏఐ ప్రపంచాన్ని నడిపించబోతోంది. రాష్ట్రంలోని కళాశాలల్లో ఏఐకి సంబంధించిన కోర్సు ప్రవేశపెట్టాలి. ప్రభుత్వం కూడా అందుకు ప్రోత్సహిస్తుంది. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అటానమస్ హోదా ఇస్తాం. పక్క రాష్ట్రాలతో పోటీ పడే విధంగా కాకుండా ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనం తయారు కావాలి. మా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది" అని సీఎం వివరించారు. మంత్రి శ్రీధర్‌బాబు, జేఎన్‌టీయూ వీసీ బుర్రా వెంకటేశం, ఇంజినీరింగ్ కాలేజీల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.



# ఉప ఎన్నికల్లో 'ఇండియా' కూటమి జోరు..

**హైదరాబాద్,జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** సార్వత్రిక ఎన్నికల తర్వాత అధికార, విపక్షాలకు తొలి పరీక్షగా భావించిన అసెంబ్లీల ఉప ఎన్నికల్లో 'ఇండియా కూటమి' జయకేతనం ఎగురవేసింది.దేశవ్యాప్తంగా 7 రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాల్లో విపక్ష కూటమి 10 చోట్ల విజయం సాధించింది. బీజేపీ రెండు స్థానాలకు పరిమితమైంది. మరో చోట స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. పశ్చిమ బెంగాల్లోని 4, హిమాచల్ ప్రదేశ్లోని మూడు, ఉత్తరాఖండ్లోని రెండు, పంజాబ్, బిహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్లోని ఒక్కో స్థానానికి జులై 10న ఉప ఎన్నిక పోలింగ్ జరిగింది.

# జగన్.. నాతో ఎందుకలా ప్రచారం చేయించారు?: షర్మిల



**అమరావతి,జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తల్లికి వందనం పథకంపై వైకాపా చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఎక్స్ వేదికగా స్పందించారు. పథకం ఉత్తర్వులపై కూటమి ప్రభుత్వాన్ని అడిగితే వైకాపా నేతలకు అసహనం ఎందుకని ప్రశ్నించారు.కాంగ్రెస్ తోకపార్టీ అంటూ వ్యాఖ్యలు చేయటం వైకాపా అవగాహన రాహిత్యమేనని మండిపడ్డారు. "కాంగ్రెస్ పార్టీ పెట్టిన మీడియా సమావేశం వల్లే రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనంపై వివరణ ఇచ్చింది. ప్రతిపక్షంగా తల్లుల పక్షాన కాంగ్రెస్ నిలబడింది. 2019 ఎన్నికల కంటే ముందు..ఇద్దరు పిల్లలకు అమ్మఒడి ఇస్తానని జగన్ చెప్పలేదా? అప్పట్లో నాతోనే ప్రచారం చేయించారు. ఒక్కొక్కరికి రూ.15వేలు ఇచ్చే ఉద్దేశం లేకపోతే ఎందుకు ప్రచారం చేయించారు. సంపూర్ణ మద్యపాన నిషేధం, జలయజ్ఞం, ప్రత్యేకహోదా అంటూ ఎందుకు ప్రచారం చేయించారు. దీనిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసురుతున్నా" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

## కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్లుంది

# తెలంగాణలో కాంగ్రెస్ పాలన: కెటిఆర్

**హైదరాబాద్,జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్టు తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సెటైర్స్ పేల్చారు. తాము వస్తే కొత్తగా అనేక పథకాలు ఇస్తామని, ఇదివరకే ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్దిదారుల నుండి సొమ్ముని వెనక్కి తీసుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో లబ్దిదారుల నుండి సొమ్ముని వెనక్కు రాబట్టే వింత చేష్టలు కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏవో టెక్నికల్ రీజన్స్ చెబుతూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్దిదారుల నుండి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు పంపాలని నోటీసులు ఇస్తోందన్నారు.'భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన 80 ఏళ్ల ముసలమ్మ దాసరి మల్లమ్మకు ఆసరా పెన్షన్ కింద వచ్చిన ఒక లక్షా రూ.72 వేలు వెనక్కు కట్టాలని నోటీసులు ఇచ్చారు. ఒంటరి మహిళ, పక్షవాతంతో బాధపడుతూ ఉన్న ఇలాంటి వృద్ధుల నుంచి గతంలో కెసిఆర్ సర్కారు ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి రేవంత్ సర్కార్ ప్రయత్నించడం అమానవీయ వైఖరికి నిదర్శనం. కనుక వెంటనే పేదల మీద ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గపు చర్యలు మానుకోవాలి. లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలే తిరగబడతారు' అని కెటిఆర్ ట్వీట్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అని ప్రధాన హామీలు ఇచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. అనంతరం ఆపరేషన్ ఆకర్ష్ పేరిట బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలను సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారు. వరుసగా బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు



కాంగ్రెస్ లో చేరుతుండటంతో ప్రజలకు హామీల అమలు, సంక్షేమ పథకాలు ఇవ్వడం పక్కనపెట్టి, ఇతర పార్టీల నేతల్ని చేర్చుకోవడంపైనే సిఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫోకస్ చేస్తున్నాయని మండిపడ్డారు.

# అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : ఎంపీ ఈటెల



**హైదరాబాద్,జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తమ డిమాండ్లపై ఏర్పాటు చేసిన రౌండ్ టెంపుల్ సమావేశంలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. సోమాజిగూడలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, వారి సమస్యల పై ఐదు సంవత్సరాలుగా నేను కూడా మీలాగే కొట్లాడుతున్నాను.ఆర్థిక మంత్రి కాకముందు మాకు ఇంత అవగాహన లేకుండే.. ఆర్థిక మంత్రిగా కాంట్రాక్టు ఉద్యోగులకు కొంచెం స్కేల్ పెంచి వారిని గుర్తించినప్పటికీ.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం అది జరగలేదు. ఆయా డిపార్ట్మెంట్ వారే ఒక ఏజెన్సీ ఏర్పాటు చేసుకుని కమిషన్ లేకుండా ప్రభుత్వం ఎంత ఇస్తే అంత ఇవ్వమని చెప్పాము.అడ్డ మీద కూలీలకు 600 నుంచి 800 కూలి వస్తుంది, చదువుకున్న ఉద్యోగులకు మాత్రం 400 రూపాయలు వచ్చేవి దాన్ని సవరించాలని ఆరోజు మేము ప్రయత్నం చేశాం. మేము వచ్చాక మొదటి PRCలో పెంచే ప్రయ త్నం చేశాం. చదువుకున్న మనుషులకు వచ్చే జీతాల కంటే అడ్డ మీద కూలీలకు ఎక్కువ జీతం ఉండే పరిస్థితి మనం చూస్తున్నాం కాబట్టి వీళ్ళకి కొంత గౌరవప్రదమైన వేతనం ఉండాలని చూశాం. మొత్తం సిస్టంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చేసే అంత వెట్టి చాకిరి ప్రభుత్వ ఉద్యోగులు కూడా చేయరు.ఈ ప్రభుత్వాన్ని నేను ఒకటే డిమాండ్ చేస్తున్నాను.. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఉండాలి, ప్రభుత్వ ఉద్యోగుల లాగా వీళ్ళ కుటుంబ సభ్యులకు ఏదైనా ఆరోగ్య పరమైన సమస్య వస్తే వీరికి కూడా హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను, ఆటోమేటిక్ రెన్యువల్, PRC ఎలా పెంచుతారో అదే పద్ధతిలో వీళ్ళకి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.

# డ్రగ్స్ కట్టడికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..

**హైదరాబాద్,జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోని పాఠశాలల్లో డ్రగ్స్ను కట్టడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ను అరికట్టేందుకు హైస్కూళ్లలో ప్రహరీ క్లబ్బు‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పోలీసులు, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులతో కలిసి ప్రహరీ క్లబ్బు‌లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యా కమిషనర్కు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

# కేజ్రీవాల్ కోమాలోకి వెళ్లే ప్రమాదం!

**హైదరాబాద్,జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మద్యం పాలసీ కేసులో తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ 8.5 కిలోలు తగ్గారని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సంజయ్ సింగ్ ఆరోపించారు.జైల్లో ఉండగా ఐదుసార్లు ఆయన బ్లడ్ షుగర్ పడిపోయిందన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కేజ్రీవాల్ను జైల్లో తీవ్రంగా వేధించేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఇది అత్యంత ఆందోళనకరమైన అంశమన్నారు. మద్యం పాలసీ కేసులో ఈడీ, సీబీఐ అరెస్ట్ చేసిన తర్వాత ఏప్రిల్ 1 నుండి కేజ్రీవాల్ తీహార్ జైలులో ఉన్నారు.మార్చి 21న ఈడీ అరెస్ట్ చేసిన సమయంలో కేజ్రీవాల్ 70 కిలోలు ఉన్నారని, ఇప్పుడు ఆయన బరువు 61.5 కిలోలకు తగ్గిందని తెలిపారు. జైల్లో కేజ్రీవాల్ను చిత్రహింసలు పెట్టడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. ఆయన జీవితంతో ఆడుకోవడమే మోదీ లక్ష్యమని మండిపడ్డారు. కేజ్రీవాల్కు ఎలాంటి పరీక్షలు నిర్వహించక పోవడంతో బరువు ఎందుకు తగ్గుతున్నారో కారణం తెలియడం లేదన్నారు. బరువు తగ్గడం తీవ్రమైన అనారోగ్యానికి సంకేతమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బరువు తగ్గడమే కాకుండా ఐదుసార్లు షుగర్ లెవల్స్ పడిపోయాయన్నారు. ప్రతిసారి షుగర్ లెవల్స్ పడిపోతున్నాయంటే కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన మరో బిఆర్ఎస్ ఎంఎల్ఎ

**హైదరాబాద్,జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మరో బిఆర్ఎస్ ఎంఎల్ఎ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆ పార్టీ దెబ్బ దెబ్బ తగులుతోంది. బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఎ అరికెపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో అరికెపూడి గాంధీ కాంగ్రెస్ తీర్థం పుచుకున్నారు. అరికెపూడి గాంధీకి రేవంత్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎంఎల్ఎ సంఖ్య తొమ్మిదికి చేరింది. బిఆర్ఎస్ ఎంఎల్ఎలు తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్, సంజయ్ కుమార్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అరికపూడి గాంధీతో పాటు పలువురు కార్పొరేటర్లు నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ రెడ్డి, నార్నె శ్రీనివాస్‌లు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.



# సీఎం రేవంత్ వ్యాఖ్యలపై భగ్గుమన్న నిరుద్యోగ యువత..

### - అశోక్‌నగర్‌లో భారీ ధర్నా



**హైదరాబాద్,జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై నిరుద్యోగ యువత భగ్గుమన్నారు. నిరుద్యోగులను అవమానించేలా రేవంత్ మాట్లాడుతున్నారని నిరుద్యోగులు ధ్వజమెత్తారు. హైదరాబాద్ అశోక్‌నగర్‌లో భారీ ధర్నాకు దిగారు. రోడ్డును దిగ్భందం చేశారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు తమ పోరాటం కొనసాగుతోందని నిరుద్యోగులు తేల్చిచెప్పారు.ఈ సందర్భంగా నిరుద్యోగులు మాట్లాడుతూ.. తమ వెనుకాల ఏ రాజకీయ పార్టీ లేదని స్పష్టం చేశారు. కావాలని కొందరు సీఎం రేవంత్ రెడ్డికి తప్పుడు సమాచారం అందిస్తున్నారని పేర్కొన్నారు. గ్రూప్ -1 మెయిన్స్‌కు 1:100 పిలవాలి.. దాంతో పాటు గ్రూప్-2, 3 పోస్టులను పెంచాలి. డీఎస్సీని మూడు నెలల పాటు వాయిదా వేసి 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

### ధర్నా చేస్తూనే స్పృహ కోల్పోయిన ఓ యువతి


అశోక్‌నగర్‌లో ధర్నా చేస్తూనే ఓ నిరుద్యోగ యువతి స్పృహ కోల్పోయారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల విషయంలో కాంగ్రెస్ మాట తప్పిందని ఆమె ధ్వజమెత్తారు. ధర్నాలు చేసి అలసిపోతున్నామని చనిపోయే పరిస్థితి ఏర్పడినా కూడా ఈ ప్రభుత్వం మొండిగావ్యవహరిస్తోందనిఆ యువతి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కనీస వసతులు లేని పభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు

### ● నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్



**మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా, జులై 13(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కొరవడటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. సరిపోయేన్ని తరగతి గదులు లేవు తాగునీరు కరువు అపరిశుభ్ర వాతావరణంలో భోజనం అవస్థలు పడుతున్న విద్యార్థులు దోమల స్వైర విహారం అధ్వానంగా మరుగుదొడ్లు,రోగాల బారిన చిన్నారులు.ఎన్,బి,మీ,ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ పిసిడబ్ల్యూ న్యూస్ తో ముచ్చటిస్తు తెలంగాణ లో నేను హాస్టల్స్ విజిట్ చేశాను ఆ సమయం లో విద్యార్థులు చెప్పిన సమస్యలు, చూపించిన అక్కడి వాతావరణం నిజానికి ఏ ఒక్క ప్రభుత్వ వసతి గృహంలో జనరేటర్, ఇన్వర్టర్ బ్యాటరీ సౌకర్యం లేదు. రాత్రిళ్ల వర్షాలు, గాలి దుమారాలవల్ల సంభవించే కరెంట్ కోతలతో విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు దోమల బెడదతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇలా విద్యార్థులు దోమకాటుతో అనారోగ్య భారిన పడుతున్నారు.ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కొరవడటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. తాగునీరు కరువు, ఆహారంలో నాణ్యత ఉండదు, దోమల నివారణ చర్యలు శూన్యం, వంట గదులు శుభ్రంగా ఉండవు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, ఆరోగ్య భద్రత వంటి అంశాలపై తక్షణమే ప్రభుత్వం తీవ్రమైన సమస్యలు ఉన్న హాస్టల్లో కనీస సౌకర్యాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేస్తూ ఈ విజిట్ లో నేను ఒక విషయం తెలుసుకున్నాను, నాలుబై సంవత్సరాల క్రితం షోషల్ వెల్ఫేర్ హాస్టల్ ( డి ) ఉమ్మడి వరంగల్ జిల్లా పరకాల లలో పాడుగుల చంద్రమౌళి 1983 సం 7వ తరగతి చదువు చున్న సమయం లో కిరాయి షెడ్డు లో హాస్టల్ ఉన్నందున నీరు నిల్వ తో క్యూ లేక్స్ దోమలు కుట్టడంతో అతనికి బోధ కాలు (బోధ వ్యాధి ) సోకినది అతను ఇప్పటికి అనారోగ్యం తో బాధపడుచున్నాడు అప్పటి నుండి ఇప్పటి వరకు 44సంవత్సరాలు గడిచింది కానీ ప్రభుత్వ పని తిరులో మార్పు రాలేదు అని నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ అన్నారు.



# హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో తెరాస ప్రెస్‌మీట్

**హైదరాబాద్,జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీజేపీకి కేంద్రంలో స్వంతంగా మెజారిటీ రాలేదుటీడీపీ,జెడీయూ తదితర పార్టీల మద్దతు తో బీజేపీ కేంద్రం లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఏపీ విభజన చట్టంలో వున్న అంశాలపై చంద్రబాబు మోడీతో ఇటీవల ఢిల్లీ వెళ్ళినపుడు మాట్లాడారు. విభజన చట్టం షెడ్యూల్ 13 లో ఉన్నపెట్రో,కెమికల్,ఆయిల్ రిఫైనరీ హబ్ ఏపీకి కేంద్రం ఇస్తున్నట్లు గా ప్రముఖ పత్రిక లో వార్త వచ్చింది. ఇదే షెడ్యూల్ 13 లో తెలంగాణకు కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని వుంది. పదేళ్లుగా అడుగుతున్నా తెలంగాణ కు ఏమీ ఇవ్వడం లేదు. మేము ఏపీ లో పెట్రో కెమికల్స్ రిఫైనరీ ఏర్పాటు కు వ్యతిరేకం కాదు. మాకు రావాల్సినవి కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నాము,తెలంగాణ నుంచి బీజేపీ తరపున ఎనిమిది మంది ఎంపీలు గెలిచార, తెలంగాణకు కేంద్ర క్యాబినెట్ మంత్రి,సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. చంద్రబాబుపై కేంద్రం ఆధారపడింది కాబట్టేపెట్రో,కెమికల్ హబ్ ఇస్తున్నారు.ఇక్కడ తెలంగాణపై ఆధారపడలేదు కాబట్టే ఏమీ ఇవ్వడం లేదా...?తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపించారు కదా...? ముప్పై ఏళ్లుగా కాజీపేట రైల్వే కోచ్




ఫ్యాక్టరీ కోసం పోరాటం జరుగుతోంది.మోడీకి స్వంతంగా సీట్లు వచ్చి వుంటే ఏపీకి ఏమి ఇచ్చే వాళ్ళు కాదు.ఏపీలో ప్రాంతీయ పార్టీ గెలవబట్టే చంద్రబాబు అడిగినవి అన్నీ ఇస్తున్నారు. ఎనిమిది ఎంపీలను గెలిపించినా బీజేపీ తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపిస్తోంది. తెలంగాణకు కేంద్రంఐ.టి.ఐ.ఆర్ ఇవ్వలేదు. కేసీఆర్ కొత్త గా జిల్లాలు ఏర్పాటు చేస్తే ఒక్క నవోదయ విద్యాలయం కూడా ఇవ్వలేదు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాజకీయాల గురించి తప్ప రాష్ట్ర అభివృద్ధిపై ఒక్క చర్చ లేదు.ఏపీకి ఆయిల్ రిఫైనరీ ఇచ్చున్నట్టుగా తెలంగాణకు విభజన చట్టం లో పేర్కొన్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వాలి.తెలంగాణ తెస్తామన్నాం తెచ్చి చూపాం .అభివృద్ధి చేస్తామన్నాం చేసి చూపాం .కొన్ని సార్లు కొన్ని కారణాలతో ఓడిపోతుండ వచ్చు .రాజకీయాల్లో గెలుపు,ఓటములు వుంటాయి,వచ్చే ఐదేళ్ల తర్వాత బిఆర్ఎస్ బ్రహ్మాండమైన మెజారిటీ తో మళ్ళీ అధికారంలోకి వస్తుంది. అభివృద్ధి కోసమే బీ ఆర్ ఎస్ లో చేరుతున్నామని పార్టీ మారిన వారు అపుడు చెప్పారు. ఇపుడు వాళ్ళు మళ్ళీ అదే చెబుతున్నారు. అలాంటి వాళ్ళు వేరే పార్టీ కి పోయినా భాధ పడాల్సిన పని లేదు .పార్టీ మారిన ఎమ్మెల్యేలుతిరిగి వస్తామంటే ప్రజలే రానివ్వరు. పార్టీలు మారే వారి పట్ల ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. త్వరలోనే సమావేశాలు పెట్టుకుంటాం కొత్తతరం నేతలను కేసీఆర్ ప్రోత్సహిస్తారు.

# కాజీపేట రైల్వే అభివృద్ధిపై రౌండ్ టేబుల్ సమావేశం

### ● ఎంపీ డాక్టర్ కడియం కావ్య ను సన్మానించిన 62,63వ డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ-రజాలి

**హనుమకొండ ప్రతినిధి, జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కాజీపేట రైల్వే కమ్యూనిటీ హాల్లో, తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రైల్వే అభివృద్ధి పనులపై రైల్వే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ లపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం (కాన్ఫరెన్స్) కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్, జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం వరంగల్ ఎంపీగా భారీ మెజార్టీ విజయం సాధించి








మొట్టమొదటిసారి కాజీపేటకు విచ్చేసిన సందర్భంగా ఘనంగా సన్మానం చేసిన కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే స్టేషన్ ను డివిజన్ గా ఏర్పాటు చేయాలని, కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అమలు చేయించాలని, కాజీపేట రైల్వే అభివృద్ధి మీతోనే సాధ్యమని ఎంపీ ని కోరడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే జేఏసీ నాయకులు దేవులపల్లి రాఘవేంద్ర, మజ్దూర్ జోనల్ అధ్యక్షులు కాల్వల శ్రీనివాస్, సికింద్రాబాద్ సంగ్ డివిజన్ అధ్యక్షులు మురళీకృష్ణ, కొండ్ర నర్సింగరావు, సంఘ్, మజ్దూర్ యూనియన్ రైల్వే ఎంప్లాయిస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగెం మండల కబడ్డీ అసోసియేషన్ కమిటీ ఎన్నిక...!

### ● అధ్యక్షులుగా మెట్టుపల్లి ఏలీయా.

### ● ప్రధాన కార్యదర్శిగా ఎండి.ఖాజామైనొద్దీన్



**సంగెం, జూలై13(పిసిడబ్ల్యూ న్యూస్):**మండల స్థాయి కబడ్డీ అసోసియేషన్ కమిటీని శనివారం రోజున సంగెం మండల కేంద్రంలో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ మహ్మద్ అబ్దుల్లాఖాన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా మెట్టుపల్లి ఏలియా ను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా మెట్టుపల్లి ఏలియా మాట్లాడుతూ... జిల్లాలో కబడ్డీకి పూర్వ వైభవం రానుంది. ఒకప్పుడు ఇక్కడి క్రీడాకారులు కబడ్డీ ఆటలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించారు. జిల్లాకు పేరు తెచ్చారు. ఆ తర్వాత సరైన శిక్షణ లేకపోవడంతో వెనుకబడ్డారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కబడ్డీ శిక్షణ కేంద్రాన్ని కేటాయి



ంచింది. ఆటలు... ఎంతోమంది బతుకులకు బాటలు వేశాయి. ఇంగ్లండ్ దేశంలో పుట్టిన క్రికెట్ మన దేశంలో అధిక సంఖ్యలో అభిమానులను సంపాదించుకుంది. మన దేశంలో క్రికెట్ ఆటకున్నంత క్రేజ్ మరో ఆటకు లేదంటే అతిశయోక్తి కాదు. అయితే మననేలపై పుట్టి నేడు ప్రపంచవ్యాప్తంగా అందరినీ ఆకట్టుకుంటోంది కబడ్డీ ఆట. తమిళనాడులో ప్రాణం పోసుకున్న 'కబడ్డీ' ఆట, తరువాత తెలుగునేలపై 'చెడుగుడు'గానూ అలరించిం ది. ఆ తరువాత ఇతర రాష్ట్రాలలోనూ కబడ్డీకి జనం జైకొట్టారు. ఎల్లలు దాటిన కబడ్డీ ప్రపంచవ్యాప్తంగానూ తన ఉనికి చాటుకుంటోంది.

### విద్యార్థులకు ఉపయోగం

కబడ్డీ ఆట నేర్చుకోవాలనుకునే విద్యార్థులకు జిల్లా కేంద్రం ఎంతో ఉపయుక్తంగా ఉండనుంది. జిల్లా నుంచి పదుల సంఖ్యలో అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో రాణించినవారున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకోవాలి.విద్యార్థులు చదువుతో పాటు కబడ్డీ శిక్షణను



సంగెం మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ఖాజామైనొద్దీన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా,చైర్మన్ గా జనగాం శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా పులి రాజశేఖర్,గుండేటి సుధాకర్,కట్ల రాజశేఖర్,రంజిత్,గణేష్ ను ఎన్నుకున్నారు. అదేవిధంగా సహాయ కార్యదర్శులుగా గుండేటి బాబు,భూక్యా విజయ్,మహ్మద్ ఖాజపాషా,కోశాధికారిగా మొగిలి,కార్యవర్గ సభ్యులుగా మహ్మద్ రియాజ్,ముజ్జిగా అనిల్ రావు,వెంకటేష్, కృష్ణమూర్తి,మెట్టుపల్లి బాబు,ఇమ్మడి కొమ్మాలు,రవికుమార్,మహ్మద్ వలీ, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

# భారత నాస్తిక సమాజం తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభల విజయవంతం చేయాలి

### ● కరపత్రాలను ఆవిష్కరించిన ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ జి వై సోమయ్య

**వరంగల్ జిల్లా ప్రతినిధి, జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 24వ తారీఖున భారత నాస్తిక సమాజం మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని డాక్టర్ జి వై సోమయ్య పాలకుర్తి లోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూఢనమ్మకాలు,మూఢవిశ్వాసాలు పెట్రేగిపోతున్నాయని రోజు రోజుకు దాడులు దౌర్జన్యాలు కూడా ఎక్కువ అవుతున్న వి నేపథ్యంలో మూఢనమ్మకాల నిర్మూలన చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం పాలకుర్తి



చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆ సంఘం రాష్ట్ర నాయకులు సాంబయ్య ఇతర ప్రజాసంఘాల నాయకులతో కలిసి కరపత్రాన్ని

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలు మూఢనమ్మకాలను మూడో విశ్వాసాలను విడనాడి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని అలవర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ నెల 24న వరంగల్ జిల్లా కేంద్రంలో వడ్డేపల్లి రోడ్డు లోని పిఆర్ రెడ్డి భవన్ డాక్టర్ జయ గోపాల్ ప్రాంగణంలో జరిగే నాస్తిక మహాసభలను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తమిళనాడు రాష్ట్ర ద్రావిడ కజగం నాయకులు కొమురెషన్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం, విముక్త చిరుతల కచ్చి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్, తెలంగాణ ప్రజా కళాకారుడు చుక్క రామ నర్సయ్య, విజ్ఞాన దర్శిని రమేష్, హేతువాద సంఘం రమక్క మరియు వివిధ ప్రజాసంఘాల నాయకులు కళాకారులు పాల్గొంటారని అన్నారు. మహాసభలను అనే వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి..





**హనుమకొండ ప్రతినిధి, జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు కాలుష్యం లేని పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రిటైర్డ్ డీఎఫ్ఓ పురుషోత్తం అన్నారు. శనివారం పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక వరంగల్ ఆధ్వర్యంలో, నూతన సభ్యులు చేరికను పురస్కరించుకుని అర్ద సంవత్సర కార్యక్రమాల నివేదికతో పాటు విస్తృత స్థాయి సమావేశాన్ని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్, హన్మకొండ కలెక్టర్ ఆఫీసు ప్రాంగణంలో అధ్యక్షులు కె.పురుషోత్తం (రిటైర్డ్ డి ఎఫ్ ఓ) అధ్యక్షతన ఏర్పాటు చేయటం జరిగింది. ముఖ్య అతిథి కె.పురుషోత్తం మాట్లాడుతూ.. పర్యావరణ కాలుష్యములో భాగమైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచుల నివారణ, మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకులు క్లీనింగ్,ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఉండేలా చూడడం,తడిచెత్త ఎరువుగా,పొడి చెత్త మున్సిపాలిటీకి ఇవ్వడంపై అవగాహన కల్పించడం,శబ్ద కాలుష్య నియంత్రణ, మట్టి వినాయకులను వాడడం, వన మహోత్సవంలో భాగంగా చెట్లు నాటడం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. ఈ సమస్యలపై ఇంతకుముందే పోలీసు కమీషనర్, మున్సిపల్ కమీషనర్, కలెక్టర్లను కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగిందని ఆ దిశగా సమాజం , ప్రభుత్వ అధికారులు కృషి చేసి జిల్లాను ఆదర్శంగా నిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పుల్లూరి సుధాకర్ గారు, అనితా రెడ్డి కే యూ సి పాలక మండలి సభ్యులుగా ఎంపిక అయిన సందర్భంగా వారిని సత్కరించడం జరిగింది.ప్రధాన కార్యదర్శి టి.శ్రవణ్ కుమార్ ఇప్పటివరకు జరిగిన సేవా కార్యక్రమాలను వివరించారు.కోశాధికారి వి.సుధాకర స్వామి సంస్థ లావాదేవీలు తెలిపారు.జాయింట్ సెక్రటరీ మండల పరుశరాములు మాట్లాడుతూ.. సభ్యులు సమయ పాలన పాటించాలని, అటవీ శాఖ మంత్రి, మున్సిపల్ కమీషనర్ గార్ల ఆధ్వర్యంలో పర్యావరణ సమస్యలపై వర్తకులు, ఫంక్షన్ హాలు ఓనర్లతో సమావేశం నిర్వహించడం వలన సత్ఫలితాలు వస్తాయని తెలిపారు.చివరగా ఉపాధ్యక్షులు పి.రవిబాబు వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రాజ్ కుమార్, దామోదర్,వి.శ్రీనివాస్ ,జి.నరేష్,ఐ.నాగేశ్వరరావు,దేవాచారి,షిరాజుద్దీన్, ప్రొఫెసర్ పద్మ,కె.కవిత, ప్రొ. కేశవరావు, ప్రొఫెసర్ సి.బి.రామారావు, ఉమామహేశ్వర రావు,రాజగోవిందు, ఉప్పలయ్య,బిల్ల మహేందర్, వెంకటస్వామి పాల్గొన్నారు.ఈ సమావేశంలో టీచర్ శ్రీనివాస్ పర్యావరణ పరిరక్షణపై రచించి గానం చేసిన పాటలు అందరిని అలరించి ఆలోచింపజేశాయి.

# ముదిరాజ్‌ల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేయాలి

- ముదిరాజ్‌లను బీసీ - ఏలో చేర్చాలి
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్
- ప్రభుత్వానికి వినతిపత్రాల సమర్పణ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ



**హనుమకొండ ప్రతినిధి, జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముదిరాజ్‌ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని, ముదిరాజ్‌లను బీసీ - ఏలో చేర్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ పట్టణంలోని మచిలీబజార్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ కమ్యూనిటీ హాల్ నందు ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలను అందించే కార్యక్రమాన్ని సోమవారం నుంచి చేపట్టడంతో పాటు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రభుత్వం ముందు పలు డిమాండ్‌లను నెరవేర్చాలని రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పులి రజినీకాంత్ మాట్లాడుతూ... తెలంగాణలో అత్యంత ప్రాచీన, అధిక జనాభాగల కులమైన ముదిరాజ్/ తెనుగోళ్ళు/ముత్తరాసి అయిన తాము సమాజములో అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నామని అన్నారు. ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కోఆపరేటివ్ సోసైటీ లిమిటెడ్ ను ఏర్పాటుతో పాటు ప్రతి సంవత్సరానికి రూ? 1000 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మత్స్య శాఖలోని సొసైటీలకు ఎన్నికలు జరపాలని, మత్స్యకారులకు ఆసరా పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని, ముదిరాజ్లకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కోరారు. నామినేటెడ్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చొప్పరి సోమయ్య, ఎన్ఆర్ఐ రాజ్‌కుమార్, పిట్టల సత్యనారాయణ, రవి కుమార్, మహేందర్, బయ్య శోభన్, పులి మధు, కుమారస్వామి, సారంగపాణి, సాంబమూర్తి, విక్రమ్, బుచ్చిరాజు, సదానందం, హరికృష్ణ, ప్రకాశ్, సమ్మయ్య, సాంబయ్య, వెంకటస్వామి, రవీందర్, మహేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మళ్ళీ ప్రారంభమైన ప్రజాపాలన దరఖాస్తుదారుల ప్రక్రియ



**కరీంనగర్ టౌన్ , జూలై 13(పీసీ డబ్ల్యూ న్యూస్):** మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద ప్రజావాణికి దరఖాస్తుదారుల రద్దీ పెరిగింది, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 హామీల్లో ఒకటైన గృహజ్యోతి దరఖాస్తులకు సంబంధించి ఎడిట్ ఆప్షన్ ఇవ్వడంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు తరలివచ్చారు, గతంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సవరణకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఎడిటింగ్ ఆప్షన్ తో దరఖాస్తుదారులు క్యూ కడుతున్నారు, మున్సిపల్ కార్యాలయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, ప్రతి ఏరియాలలో ప్రజాపాలన దరఖాస్తుల కౌంటర్లను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# వరంగల్ ను ఇండస్ట్రియల్ కారిడార్, ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధికి కృషి

- ఎంపీ డా. కడియం కావ్య గజమాలతో ఘన స్వాగతం పలికిన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు
- ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**హనుమకొండ ప్రతినిధి, జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్‌ను ఇండస్ట్రియల్ కారిడార్, ఎడ్యుకేషన్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మడికొండ, సత్య సాయి కన్వెన్షన్ లో వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన అభినందన సభకు వరంగల్ ఎంపీ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఓరుగల్లు కోట నుండి ఎర్రకోటకు తనను పంపించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి పార్లమెంట్ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించిన వర్ధన్నపేట ప్రజలకు ఋణపడి ఉంటానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. నరేంద్ర మోడీ ఓటమి భయంతో పాలన సాగిస్తున్నారని విమర్శించారు. పాలనలో కాళ్లు విరిగిన మోడీ ఒక వైపు నితీష్ కుమార్ మరో వైపు చంద్రబాబు చేతి కర్రల సహాయంతో మోడీ నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల గడవు మరికొంత కాలం పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి గారితో కలిసి కేంద్రాన్ని కోరడంతో గడువు పెరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు 24 గం. లు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ఆయిల్ సీడ్స్ సంస్థ చైర్మన్ జంగా రాఘవరెడ్డి , హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, హనుమకొండ జిల్లా కోసాన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, వరంగల్ జిల్లా కిసాన్ అధ్యక్షులు దేవేందర్, ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నా గెలుపు, ఎంపీ కావ్య గెలుపు కోసం కష్టపడ్డా ప్రతి కార్యకర్తను గౌరవించుకుంటాం...

- విజయోత్సవ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్
- ఎంపీ డాక్టర్ కడియం కావ్య గజమాలతో ఘనంగా సన్మానం





**హనుమకొండ ప్రతినిధి, జులై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మన వర్ధన్నపేట నియోజకవర్గ లో ఎంపీ కడియం కావ్య కి అత్యధిక మెజార్టీ సాధించిన బూతుల వారికి తగిన గుర్తింపు ఇచ్చి, వారిని గౌరవించుకుంటామని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు.శనివారం మడికొండ లోని సత్యసాయి కన్వెన్షన్ హాల్ నందు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పరిచయ సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య ను, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, చైర్మన్లు, రాష్ట్ర, జిల్లా నాయకులు గజమాల, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గానికి బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇంటిగ్రేటెడ్ స్టడీ సర్కిల్ మంజూరు స్థల సేకరణ కార్యక్రమం. మామునూర్ ఎయిర్పోర్ట్ కోసం ఎంపీ కడియం కావ్య సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి ప్రత్యేక శ్రద్ధ చూపించడంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు తెలియజేయడం జరిగింది.నా గెలుపు, ఎంపీ గారి గెలుపు కోసం కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు రేపు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలో గెలిపించుకోవాలని నా ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. ఈ పరిచయ సన్మాన సభ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, హజ్ కమిటీ చైర్మన్ కుసుర్ పాషా, వరంగల్ హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రం నరసింహారెడ్డి, బొంపల్లి దేవేందర్రావు, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మహిళా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా, బ్లాక్, మండ, గ్రామ, డివిజన్ స్థాయిల నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళా నాయకులు యువ నాయకులు విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సోదరులు ఎరువులను సద్వినియోగం చేసుకోండి

- ఆత్మకూర్ సొసైటీ పర్టీలైజర్స్(డిఎపి యూరియా)
- ప్యాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్




**ఆత్మకూర్, జూలై 13(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలంలో ఉన్న రైతులందరూ ఆత్మకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉన్న ఫర్టిలైజర్స్ డిఏపి యూరియా 2020ను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ... ఆత్మకూర్ సొసైటీలో ఫర్టిలైజర్స్ అనగా డీ.ఏ.పి.యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని అవసరమున్న రైతులు తీసుకోగలరని తెలిపారు.బయట షాపులో కంటే మన సొసైటీలో తక్కువ ధరకు ఇస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన ప్రకారం త్వరలోనే రైతులకు రుణమాఫీ వస్తుందని సొసైటీలో రుణం తీసుకున్న వారు ఎటువంటి సందేహాలు ఉన్న కార్యాలయానికి వచ్చి తెలుసుకోగలరని అతను కోరారు.









# కాజీపేట రైల్వే డివిజన్‌గా ఏర్పాటుకు కృషి చేస్తా..: ఎంపీ డా.కడియం కావ్య

**హనుమకొండ ప్రతినిధి, జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట రైల్వే కమ్యూనిటీ హల్‌లో తెలంగాణ రైల్వే ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాజీపేట రైల్వే జంక్షన్‌ను రైల్వే డివిజన్‌గా ఏర్పాటు కు కృషి చేస్తానని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. శనివారం కాజీపేట రైల్వే కమ్యూనిటీ హల్ లో తెలంగాణ రైల్వే ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీ డా. కడియం కావ్య హాజరై మాట్లాడారు. రైల్వే డివిజన్ అనేది వరంగల్ ప్రజల న్యాయమైన డిమాండ్ అన్నారు. కాజీపేట్ ను రైల్వే డివిజన్‌గా ప్రకటించేందుకు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. 3 గంట పాటు సుదీర్ఘంగా కొనసాగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసీ ఉద్యోగుల సమస్యలను ఎంపీ డా. కడియం కావ్య తో చర్చించారు. ముఖ్యంగా కాజీపేట రైల్వే స్టేషన్ లో ఆదనపు ప్లాట్‌ఫారమ్ ఏర్పాటు, డివిజనల్ స్థాయి ఆసుపత్రి, రైల్వే పెన్షనర్లకు భవనం, వాటర్ ఫిల్లింగ్ పాయింట్ ఏర్పాటు, 50 శాతం స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఇతర సమస్యలపై రౌండ్ టేబుల్ చర్చించడం జరిగింది. రైల్వే ఉద్యోగుల సమస్యలపై పార్లమెంట్ లో పోరాటం చేస్తా అన్నారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుతో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రైల్వే జేఏసీలో ఒక మెంబర్ గా సమస్యల పట్ల పోరాటం చేస్తానన్నారు. అంబెద్కర్ రాసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎత్తేసేందుకు కుట్ర లు చేస్తుందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ గొప్ప మానవతావాది అని, ప్రజల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఒక నియంతల వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రైవేటీకరణను కాంగ్రెస్ ఎంపీలు అంతా కలిసి అడ్డుకుంటామని స్పష్టం చేసారు. రైల్వే ఉద్యోగులకు అండగా ఉండి సమస్యల పరిష్కార దిశకు కృషి చేస్తానన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణకు కుట్రలు చేస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు, కార్మికులు, దళితులు, బీసీలు, గిరిజనులకు మోదీ ఎలాంటి గ్యారంటీ ఇవ్వరని దేశంలోని ఇద్దరు ముగ్గురు సంపన్న పారిశ్రామికవేత్తలకే మోదీ గ్యారంటీ లభిస్తుందని అన్నారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుతో ప్రజలకు రైల్వే కార్మికులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయి అన్నారు. 3 నెలల కొసరి జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించాలని సూచించారు. ఒక్కో సమస్య పై ప్రత్యేకంగా రిప్రెజెంటేషన్లను తయారుచేసి పరిష్కార దిశగా కృషి చేద్దాం అన్నారు. బల్లార్షా నుండి విజయవాడకు వెళ్లే ట్రైన్ లో వాటర్ సమస్య లేకుండా కాజీపేట వద్ద వాటర్ ఫీలింగ్ పాయింట్ ఏర్పా టుకు రిప్రజెంటేషన్ తయారు చేసి ఎంపీ ద్వారా కేంద్ర రైల్వే మంత్రికి దృష్టికి తీసుకు వెళ్దాం అన్నారు. కాజీపేట బ్రిడ్జి పనులు ఆరు నెలల్లో పూర్తి చేస్తాం అన్నారు. కాజీపేట రైల్వే డివిజన్ అవసరం ఉందని అన్నారు. డివిజన్ ఏర్పాటుకు నా వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. జేఏసీ కన్వీనర్ దేవుళ్లపల్లి రాఘవేందర్, తెలంగాణ రైల్వే జేఏసీ చైర్మన్ నర్సింగరావు, జోనల్ అధ్యక్షులు కాలువ శ్రీనివాస్, డివిజనల్ సెక్రటరీ రవీందర్, డివిజనల్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, మరియు జేఏసీలోని వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ రహదారిలో జరిగిన కారు ప్రమాదం

**కరీంనగర్ టౌన్, జూలై 13(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ రిజిస్ట్రేషన్ కు చెందిన షిఫ్ట్ డిజైర్ కారు AP 09CS7191, రాజీవ్ రహదారి మార్గం గుండా హైదరాబాదు నుండి కరీంనగర్ కు వస్తున్న కారు సిద్దిపేట జిల్లా, చిన్నకోడూర్ మండలం, అనంతసాగర్ గ్రామం వద్ద నాలుగు పల్టీలు కొట్టి ప్రమాదానికి గురైంది, అదృష్టవశాత్తు కారులో ప్రయాణిస్తున్న నలుగురు ప్రయాణికులకు ఏమి జరగలేదు.



## నూతన ఎమ్మెల్సీకి ఘన సన్మానం




**చిట్యాల, జులై 13(పీసిడబ్ల్యూ న్యూస్):** జనగామ జిల్లా కేంద్రంలో టి పి సి సి మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ జమాల్ షరీఫ్ఆధ్వర్యంలో సియాసత్ ఉర్దూ డైలీ పత్రిక మరియు టీవీ ఎడిటర్ అమీర్ అలీ సాహెబ్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మండల కోఆప్షన్ ఫోరం మాజీ అధ్యక్షులు మొహమ్మద్ రాజ్ మహమ్మద్ హాజరై వారికి పుష్పగుచ్ఛమిచ్చి శాలువతో సన్మానించడం జరిగింది.

## హుజురాబాద్ ఆర్ఆర్ఆర్ వైన్స్‌లో కెఎఫ్ లైట్ బీర్‌లో పురుగు కలకలం





**హుజూరాబాద్, జులై13(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్, ఆర్ఆర్ఆర్ వైన్స్‌లో పుల్లూరి సంపత్ కొరపెల్లి వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి కెఎఫ్ లైట్ బీర్ తీసుకొని తాగుతుండగా అందులో ఒక పురుగు వచ్చింది దానిని గమనించిన వ్యక్తి వెంటనే వెళ్లి కౌంటర్ మీద వ్యక్తికి చూపించిగా వెంటనే అతను ఆ బీర్ తీసుకొని ఇంకో బీర్ ఇవ్వడం జరిగింది. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రాంతకమైన జీవులు బీర్ లలో వస్తున్నా దీనికి సంబందించిన అధికారులు పట్టించుకోక పోవడం చాలా బాధాకరం వెంటనే సంబదిత అధికారులు స్పందించి ఆర్ఆర్ఆర్ వైన్స్ పై తగిన చెర్యలు తీసుకోవాలని అలాగే అందులో ఉన్న మొత్తం బీర్ స్టాక్ క్షున్నంగా పరిశీలంచాలని బాధితులు కోరుకుట్టున్నారు.


## తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్ సుబ్బారాయుడు...



**తిరుపతి జిల్లా(ఎపి),జులై13(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవలే తెలంగాణ నుంచి ఏపీకి మూడేళ్ల డిప్యూటేషన్ పై వచ్చిన సుబ్బరాయుడు. డిప్యూటేషన్ తర్వాత తొలి పోస్ట్‌గా తిరుపతి జిల్లా ఎస్పీ. సీఎం చంద్రబాబు నాయుడుకు సన్నిహితుడుగా ముద్రపడ్డ సుబ్బరాయుడు. ఇదివరకు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన వద్ద ఓ ఎస్ డి గా పనిచేసిన అనుభవం. చంద్రబాబు నాయుడు ప్రత్యేక విన్నపం మేరకే ఇంటర్ క్యాడర్ బదిలీ కింద తెలంగాణ నుంచి ఏపీకి సుబ్బరాయుడు.

## గీత కార్మికుడికీ ఆర్థిక సాయం చేసిన ప్రొ. జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి

**చిట్యాల, జులై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుర్రపు గట్టయ్య గత సంవత్సరం క్రితం వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి తాటికల్లు గీస్తుండగా ప్రమాదశాత్తు మోకు జారీ చెట్టు పైనుండి కింద పడడంతో నడుము విరిగిపోవడం జరిగింది హాస్పిటల్ కు తీసుకువెళ్లి సర్జరీ చేపించిన కూడా లాభం లేకుండా పోయింది నడుము విరగడం వల్ల కాళ్లు సచ్చుబడి పోయాయి దీనితో మంచానికే పరిమితమయ్యాడు నిరుపేద కుటుంబం కావడంతో పరిస్థితి చాలా దయనీయంగా మారింది విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న గారు, చిట్యాల మండల్ ఇన్చార్జ్ లౌడియ రాజు నాయక్, జిల్లా కన్వీనర్



## తెలంగాణ అభివృద్ధికై శ్రమిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**హనుమకొండ ప్రతినిధి, జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో జిల్లా అధ్యక్షులు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిశారు. రామకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రికి డా. రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల కుప్పలను చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రజా పాలనే తన లక్ష్యంగా శ్రమిస్తున్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం రేవంత్ రెడ్డి తోనే సాధ్యం. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వారి సూచన మేరకు నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో గత ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల్లో ఉంటూ ప్రశ్నించే గొంతుకగా వారు చెప్పిన సూచనలు అనుసరిస్తూ ప్రతి ఒక్క పార్టీ కార్యక్రమంలో పాల్గొని ఎన్నో కేసులు మాపై పెట్టిన భయపడకుండా ఎదురు నిలిచి నాయిని రాజేందర్ రెడ్డి అడుగులో అడుగై నడిచి రేవంత్ రెడ్డి సూచించిన సలహా మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే దిశగా పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉంది. ఏఐసీసీ టీ పీసీసీ మీడియా కో-ఆర్డినేటర్ గా నాకు ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తూ గడిచిన ఎన్నికల్లో ప్రతిరోజు బిజెపి, బిఆర్ఎస్ పై ప్రశ్నల వర్షం కురిపిస్తు, వారికి కౌంటర్ ఇస్తూ పార్టీ నాకు ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తూ శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ప్రతి రోజు అహర్నిశలు బడుగు బలహీన వర్గాలకు చేరువలో ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ ఎన్నికల్లోను పార్లమెంటు ఎన్నికల్లో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ గెలుపులో మరియు రేవంత్ రెడ్డి సారధ్యంలో నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో పాలు పంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను . వరంగల్ అభివృద్ధికు మన ముఖ్యమంత్రివర్యులు కృషి చేస్తానని చెప్పడం సంతోషంగా ఉందని రామకృష్ణ చెప్పుకొచ్చారు. నిత్యం ప్రజల్లో వుంటూ పేద ప్రజల సంక్షేమం కోసం పార్టీ కోసం ఇంకా అహర్నిశలు పని చేస్తానని డాక్టర్ రామకృష్ణ అన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల జూనియర్ కాలేజ్ను తనిఖీ చేసిన కలెక్టర్



**వరంగల్ ప్రతినిధి, జులై 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ మండలం లోని జక్కలుద్ది తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కాలేజ్ ను శనివారం వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, కంప్యూటర్ గదిని, వంట శాలలను పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి సబ్జెక్ట్ ల వారిగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు చెప్పిన సమాధానంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి కలిగించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని కోరారు.భోదిస్తున్న విద్య, అందుతున్న సేవల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టర్ అడిగారు.కళాశాల ఆవరణలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భోజనం, విద్య, పాఠశాల నిర్వహణ సక్రమంగా జరగాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.విద్యార్థులకు రోజువారీగా అందిస్తున్న మెనూ గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. జక్కలొద్ది నుండి పాఠశాలకు రహదారి బాగులేనందున రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకొంటామని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ భిక్షపతి, తదితరులు ఉన్నారు.

## శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకుందాం

● వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ ప్రతినిధి, జులై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** శాంతియుత వాతావరంలో పండుగలను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. మొహర్రం, తొలి ఏకాదశి పండుగలు సమీపిస్తున్న వేళ సెంట్రల్ జోన్ పరిధిలోని శాంతి పరిరక్షణ కమిటీలతో వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలకు చెందిన వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో పాటు పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ శాంతి పరిరక్షణ కమిటీ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ముందుగా పండుగల వేళ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు వివిధ మత పెద్దలు అధికారులకు పలుసూచనలు చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చరిత్ర వున్న మన ఓరుగల్లు నగరంలో ప్రజలందరు పండుగలను సోదరభావంతో కల్సి జరుపుకోవడం ఇక్కడి ప్రజల ప్రత్యేకతని, ముఖ్యంగా పండుగల సమయంలో ప్రతి ఒక్కరు ఇతర మతాలను గౌరవిస్తూ పండుగులను జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇదే సమావేశంలో గంజాయిపై పోలీస్ కమిషనర్ ప్రస్తావిస్తూ మతాలు ఏవైనా ముందుగా తమ పిల్లలను గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా జాగ్రత్త పడాలని, ప్రధానంగా తమ పిల్లల కార్యకలాపాలతో, వ్యవహారశ్కెలిపై పెద్దలు గమనించాలని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నిర్మూలనకు అన్ని మతాల వారు తమ వంతు సహకరాన్ని అందించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపి రవి, ఏసిపిలు దేవేందర్ రెడ్డి, నందిరాం నాయక్, తిరుమల్‌తో పాటు ఇన్స్‌స్పెక్టర్లు, మత పెద్దలు పాల్గోన్నారు.




## పదవి బాధ్యతలు చేపట్టిన ది అర్బన్ బ్యాంక్ కరీంనగర్ నూతన పాలకవర్గ సభ్యులు





**కరీంనగర్,జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** నూతన పాలకవర్గ నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్కి జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు నూతన పాలకవర్గ సభ్యులు,అర్బన్ బ్యాంకు ఖాతాదారులు మరియు బ్యాంకు సిబ్బంది సహకారంతో అభివృద్ధి చేపడుతాం.మూడు నెలల్లో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న డివిడెంట్ ఫండ్ విడుదలకు కృషి చేస్తాం.త్వరలోనే గంగాధర నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవంతో పాటు కరీంనగర్ మెయిన్ బ్రాంచ్ పరిధిలో ఏటీఎం సెంటర్ ను ప్రారంభిస్తాము.నూతన పాలకవర్గ సభ్యులైన పర్సన్ ఇంచార్జి కమిటీ సభ్యులు గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, ముక్క భాస్కర్, బీరం ఆంజనేయులు, మహ్మద్ కలీం ఖాన్, రేగొండ సందీప్, మూల లక్ష్మి రవీందర్ రెడ్డి, ఏ. విద్యాసాగర్, ఇ లక్ష్మన్ రాజు, ఎండీ. సమి యొద్దీన్, మంగి రవీందర్ లను ఘనంగా సన్మానించిన అర్బన్ బ్యాంక్ సిబ్బంది., శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రెహమాన్, కామిడి రామిరెడ్డి, మూల రవీందర్ రెడ్డి, సర్దార్ దన్న సింగ్, పోరాండ్ల రమేష్, యం.డి. ఆమీర్, మూల జైపాల్, గంగుల దిలీప్, అనరాసు కుమార్, కుర్ర పోశయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ షబానా, పాండ్రాల లింగమూర్తి, రాజ్ కుమార్, అస్తపురం రమేష్, జ్యోతి, ఎండి.ఇమ్రాన్, శాన వాజ్, తాళ్లపల్లి అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు రెండో విడుత వెంటనే విడుదల చెయ్యాలి

● మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్



**హుజూరాబాద్,జూలై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** శనివారం హుజరాబాద్ లోని వారి నివాసంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతి పేద కుటుంబాలు అంటే దళిత కుటుంబాలే అని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు వారి కుటుంబాలను ఉపాధి ద్వారా ఆదుకోవాలని ఒక ఆలోచనతో దళిత బంధు పథకాన్ని పది లక్షల ఆర్థిక సహాయంతో బ్యాంకుతో సంబంధం లేకుండా నేరుగా వారికి ఎలాంటి షరతులు లేకుండా ఈ పథకాన్ని హుజురాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా ఈ పథకాన్ని ప్రారంభించారు. ఇందులో దాదాపుగా 18021 మంది దళిత కుటుంబాలు ఈ పథకానికి అర్హులయ్యారు. ఈ కుటుంబాలకు గత ప్రభుత్వంలో దళిత బంధు మొదటి విడతగా ఒక్కొక్కరికి సుమారు ఐదులక్షల రూపాయలు మొదటి విడతగా ఇవ్వడం జరిగింది. ఇందులో కొంతమంది వాహనాలను మరికొంతమంది షాపులను డైరీ ఫామ్ ఈ పథకం ద్వారా వినియోగించడం జరిగింది.2023 అక్టోబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికల రావడం ద్వారా ఈ పథకానికి సంబంధించిన రెండో విడత ఎలక్షన్ కమిషన్ ఆపివేయడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం పది లక్షల ఇచ్చింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దళితులకు పన్నెండు లక్షలు ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్న కనీసం పన్నెండు లక్షలు ఇవ్వకపోవడం కాకుండా రెండో విడతగా వారి అకౌంట్లో ఉన్న డబ్బులను ఫ్రీజ్ చేయించి రెండో విడతను దళితులకు ఇవ్వకుండా వారిని ఇబ్బందులు పెడుతున్నారు. రెండో విడత డబ్బులు రాక వారిలో కొంతమంది వాహనాలకు బాడీ కట్టించుకోలేని పరిస్థితి బండి నడిస్తేనే గాని ఆ కుటుంబాలకు తిండి దొరకని పరిస్థితి మరికొంతమంది వారి షాపులకు అద్దె కట్టలేక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారని ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి దళిత బంధు రెండో విడతను విడుదల చేయాలని దళితుల పక్షాన మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇన్ని రోజులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను నియమించకపోవడం ఇప్పుడు నియమించిన తర్వాత కూడా స్పందించకపోవడం చాలా సిగ్గుచేటని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు , మోరె మధు మంద రాజేష్ ,శంకర్ ,చంద్రమౌళి, ,రమేష్ , నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పోలీసులకు అడ్డంగా దొరికిపోయిన దొంగ...

**సుల్తానాబాద్: జూలై 13( పిసిడబ్ల్యూ న్యూస్):**వ్యవసాయ పనులకు వినియోగించే రోటు వెయిటర్ ను దొంగలించి పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు మాజీ దొంగ. పోలీసుల కథనం ప్రకారం శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ సుబ్బారెడ్డి వివరాలను వెల్లడించారు. ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన జంగా తిరుపతి రెడ్డి పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో 10 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని అలాగే కొలనూరు లో 10 ఎకరాల భూమిని సాగు చేస్తూ జీవిస్తున్నాడని నిత్యం వ్యవసాయ పనులకు సుల్తానాబాద్ లో నివసిస్తూ తిరుపతిరెడ్డి రాకపోకలు సాగిస్తుండగా సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో తొగరి అశోక్ వ్యవసాయ భూమి వద్ద శక్తిమాన్ కంపెనీకి చెందిన లక్ష పదివేల రూపాయల రోట్ వెయిటర్ కనిపించడంతో దొంగ లించాలనే ఆలోచన రాగ కొత్తపల్లిలో ఉన్న తన ట్రాక్టర్ ను సుద్దాల గ్రామానికి తీసుకువచ్చి అశోక్ వ్యవసాయ పొలంలో ఉన్న రోటు వెయిటర్ ను ట్రాక్టర్కు తగిలించుకొని వెళ్లాడని సీఐ సుబ్బారెడ్డి వివరించారు. శనివారం పోలీసులు మండల కేంద్రంలోని వడ్డెరకాల అని సమీపాన వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ట్రాక్టర్ కు రోటు వెయిటర్ తగిలించుకొని వెళుతున్న తిరుపతిరెడ్డి అనుమాన స్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించి కేసు నమోదు చేసుకొని చోరీకి పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి రెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు కృషిచేసిన ఎస్సైలు శ్రవణ్ కుమార్ నరేష్ ఏఎస్ఐ తిరుపతి కానిస్టేబుల్ రమేష్ లను ఎస్సై అభినందించారు.



# రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా మురికి గుంత అధిమరిస్తే అనంత లోకాలకే...



**జమ్మికుంట,జులై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 23 వార్డులో ప్రమాదకరంగా మారిన మురికిగుంత మూడు సంవత్సరాల క్రితం ఈ మురికి గుంతను చెత్త చెదారం పేరుకుపోయిన సందర్భంలో ఈ గుంతను తవ్వడం జరిగింది. సమస్య పరిష్కారం అయిన అనంతరం మళ్లీ దానిని మరమ్మత్తు వదిలేశారు. చాలా సార్లు మున్సిపల్ కమిషనర్ కు మిగతాధికారులకు ఎన్నిసార్లు కలిసిన కూడా మరమ్మత్తుల నిమిత్తం వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు స్పందించకపోవడం గమనార్హం.ఈ దారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులకు ఈ గుంత ప్రమాదకరంగా మరింది. రాత్రి సమయంలో సరిగ్గా కనబడకపోవడం ఆ ప్రాంతం అంత చీకటి మాయంగా ఉంటుందనీ అదే సమయంలో ఆ దారి నుండి వస్తున్న వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ఆ వార్డుకు సంబంధించిన ప్రజలు దీనిని వెంటనే మరమ్మత్తులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని వారు అధికారులను కోరుతున్నారు.

# మన ఉపాధిని, మన కులవృత్తులను కాపాడుకునే అవసరం ఉన్నది

**హసన్‌పర్తి, జులై 13(పిసిడబ్ల్యూ న్యూస్):** గత రెండు దశాబ్దాలుగా కొద్దిమందితో మొదలైనటువంటి ఉత్తరాది రాష్ట్రాల పెట్టుబడిదారీ వ్యవస్థ తెలంగాణలో దక్షిణ భారతదేశంలో పాగా వేస్తూ స్థానిక ఉపాధి మరియు వ్యాపార రంగాల్లో వారు కైలాస మాటలు పెద్ద పాము మింగినట్టు మన ఉపాధిని మరియు వ్యాపార రంగాన్ని పూర్తిగా కుదేలు చేస్తూ వారి వ్యాపారాన్ని విస్తృతంగా విస్తరించడం జరిగింది. దీనివల్ల స్థానికులు దక్షిణాది రాష్ట్రాల అమాయక ప్రజలు పూర్తిగా నష్టాల్లోకి వెళ్లిపోయి తమ వ్యాపారాలను వదిలేసి కూలి పనులకు పోయే స్థితికి తీసుకు రావడం జరిగింది. ఈ ఉత్తరాది రాష్ట్రాల నుండి వచ్చినటువంటి ఈ వ్యాపారస్తులు ఒక ముఠాగా మారి వారి బంధువులకు వారి కులాలకు వారికి సంబంధించిన వ్యక్తులకు అతి తక్కువ రేట్లలో వ్యాపారం చేసుకునే లాభం ఎక్కువగా వచ్చే విధంగా ఒకరికి ఒకరు సహకరించుకుంటూ కొన్ని సందర్భాల్లో కంపెనీలు అమ్ముతున్న వస్తువుల ధరల కంటే కూడా వీరు అమ్ముతున్న ధరలే తక్కువగా ఉండడం ఇది స్థానిక వ్యాపారస్తులకు చాలా నష్టాలు గురి చేసింది. ముఖ్యంగా వీళ్లు జీరో మాల్ జీఎస్టీ లేకుండా అక్రమ వస్తువుల రవాణా చేసుకుంటూ వారి వ్యాపారాన్ని విస్తృతంగా పెంచుకుంటూ పోయారు ఒకప్పుడు తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకాల మీద పెద్ద ఎత్తున పోరాటం జరిగింది ఇదే పోరాటం దక్షిణాది రాష్ట్రాలు చేయాల్సిన అవసరం వచ్చింది ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్య పట్టణంలో కూడా ఒక పెద్ద ఎత్తున ఉద్యమం చేసి వీరి వ్యాపారాలను అరికట్టకపోతే స్థానికులు పొట్ట చేత పట్టుకొని మరొకసారి తెలంగాణ వాదులు వలస వెళ్లాల్సిన అవసరం వస్తుందని ఆ ప్రమాదాన్ని ఇప్పుడే గ్రహించాలి అని చెప్పి ప్రభుత్వాలకి తెలంగాణ ఉద్యమకారులు మేధావులు దక్షిణాది రాష్ట్రాల హక్కులు కోసం పోరాడుతున్నటువంటి వ్యక్తులు సూచనలు ఇవ్వడం జరుగుతుంది వాస్తవంగా ఈ దేశంలో పెట్టుబడిదారుల చేతిలో రాజకీయాలు కీలుబొమ్మలా మారుతున్న రాజకీయ నాయకులను మనం చూస్తూనే ఉన్నాం భవిష్యత్తులో ఈ ఉత్తరాది రాష్ట్రాల నుండి వచ్చినటువంటి వ్యాపారస్తులు స్థానిక రాజకీయాలలో కూడా వారు నిర్ణయించినటువంటి వ్యక్తులకే పార్టీలు టికెట్లు ఇచ్చే విధంగా మరియు వాళ్లకు కావాల్సిన వ్యక్తులను గెలిపించుకునే విధంగా వారు సామ్రాజ్యాన్ని సృష్టించుకుంటున్నారు ఆ వ్యాపార సామ్రాజ్యంలో మామూలు వ్యక్తి సగటు మానవుడు తన జీవితాన్ని పూర్తిగా కోల్పోయే స్థితికి వస్తుంది కాబట్టి తెలంగాణ ప్రజలు ముఖ్యంగా వ్యాపారస్తులు ఉపాధి కోసం పని చేస్తున్నటువంటి అన్ని కుల సంఘాలు దీనిపైన పెద్ద ఎత్తున స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రులు రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చి ఈ ఉత్తరాది వ్యాపారస్తుల మీద మరియు ఉత్తరాది నుండి అతి తక్కువగా పనిచేస్తున్నటువంటి వ్యక్తుల పైన ఒక జీవో గాని మరియు ఒక కొత్త విధానాలని తీసుకువచ్చి స్థానికులకు లాభం జరిగే విధంగా చేయాల్సిన అవసరం ఉన్నది ఒకవైపు వీళ్ళు వస్తువులను నాణ్యతలేని డూప్లికేట్ వస్తువులుగా తయారుచేసి పేరు మోసినటువంటి కంపెనీలకు చెందినటువంటి వస్తువులకు బదులుగా వీరి వస్తువులను తయారు చేసి వారి వ్యాపారాలలో తక్కువ రేట్లకు అమ్మడం వల్ల ఒకవైపు వినియోగదారుడు మరియు అదే కంపెనీ యొక్క వస్తువులు అమ్ముతున్న స్థానిక వ్యాపారస్తులు పూర్తిగా నష్టపోతున్నారు. జీరో మాల్ వితౌట్ జీఎస్టీ ల ద్వారా వచ్చే వస్తువులు మార్కెట్లో విచ్చలవిడిగా అందుబాటులోకి రావడం వల్ల తక్కువ ధరల కోసం ఎదురుచూస్తున్నటువంటి సామాన్యుడు వీళ్ళకు అట్రాక్ట్ అయి వారి దగ్గర వస్తువులను కొని మోసపోతున్నారు ఒకవైపు ఈ దక్షిణాది నుండి వచ్చినటువంటి వ్యాపారస్తులు కొన్ని సంవత్సరాల వరకు వ్యాపారాన్ని విస్తరించి తమ నష్టాలను కూడా బయటికి కనిపించకుండా లాభాల్లో నడుస్తున్నట్టు చేసి స్థానికుల దగ్గర కంపెనీల దగ్గర ఉత్తరకు అప్పులు చేసి వస్తువులను తీసుకొచ్చి ఎవరికి చెప్పా పెట్టకుండా రాత్రి రాత్రి ఉదయించడం ఇక్కడ జరుగుతుంది దీనివల్ల తానిగుడు చేసే వ్యాపారం నష్టం లోకి వెళ్లిపోయి తన వ్యాపారాన్ని వదులుకునే స్థితికి తీసుకొస్తున్నారు కాబట్టి అభ్యుదయవాదులు ప్రజాహితం కోరేవాళ్లు దక్షిణాది రాష్ట్రాల హక్కుల కోసం పోరాడే తత్వం ఉన్నటువంటి వ్యక్తులందరూ కూడా ఏకమై దీనిపైన దృష్టిసాదించే ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకొచ్చి మన హక్కులను మన వ్యాపారాలని మన ఉపాధిని మన కులవృత్తులను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నది ముఖ్యంగా దీనివల్ల నష్టపోయేది స్థానికులే కాబట్టి వీళ్లంతా కూడా సంఘటితం కావాలి మనకంటూ హక్కులను ఇచ్చే విధంగా మన వ్యాపారాలకు బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా ట్యాక్స్ ఎగ్జామ్స్ స్థానికులకు ఉండే విధంగా కలెక్టర్ ఎమ్మార్వో ఆర్డీవోల చేతిలో మనకు కావలసినటువంటి వసతులు రుణాలు గాని టాక్స్ ఎగ్జామ్స్ గాని ఒక కొత్త విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చి స్థానిక వ్యాపారస్తులను కాపాడాలని కోరుకుంటూ ఒకవైపు ప్రైవేట్ బిల్డర్స్ అసోసియేషన్ వాళ్లు కాంట్రాక్టర్లు వీళ్లంతా కూడా తక్కువ కూలికి చేస్తున్నటువంటి ఉత్తరాది రాష్ట్రాల నుండి వచ్చినటువంటి వ్యక్తులను పనికి తీసుకోవడం వల్ల చాలా వరకు స్థానికులకు కూలి పనులకు కూడా అవకాశం లేకుండా పోతుంది దీనివల్ల స్థానికుల పని లేకుండా చేస్తున్న ఉత్తరాది రాష్ట్రాల నుండి వస్తున్నటువంటి వలస కూలీలకు కూడా ఒక హక్కులను ఇస్తూ స్థానికులు మరియు వలస కూలీలు ఒకే దినసరి వేతనం మీద పనులు చేసుకునేందుకు వ్యసులుబాటు కల్పించాలి లేనిపక్షంలో కన్స్ట్రక్షన్ రంగంలో ఇతర రంగాలలో కూడా వీరు లాభాలు ఆశించినటువంటి వ్యాపారస్తులు ఈ ఉత్తరాది రాష్ట్రాల నుండి వచ్చినటువంటి వలస కూలీలను పెట్టుకుంటూ స్థానికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారు కాబట్టి ఈ విచ్చలవిడి వ్యాపారం విచ్చలవిడి వలస కూలీల దోపిడిని అరికట్టాలంటే కొత్త చట్టాలు మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి అందరం కలిసి మరొకసారి స్థానిక నాయకులకు కలెక్టర్లకు ఎమ్మార్వోలకు ఆర్డీవోలకు మన వినతి పత్రాలు పంపిస్తు మనం మన ఉద్యమాన్ని ముందుకు నడపాలని కోరుకుంటూ... తాడిశెట్టి క్రాంతి కుమార్ హన్మకొండ జేఏసీ కన్వీనర్, తెలంగాణ యువజన సంఘం కన్వీనర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

# చట్టాలు తెలిసిన నాయకుడు రాముల్ నాయక్ దయ్యాలు వేదాలు చెప్పినట్లుగా ఉంది!

- ఓరియంట్ సిమెంట్ కార్మిక శక్తి సంగం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు
- రాముల నాయక్ పత్రికా ప్రకటనపై ఖండన



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 13(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం గేటు ముందు ఓరియంట్ కర్మాగారం మాజీ కార్మికులఅధ్యక్షుడు సభాపట్ రాములు నాయక్ కార్మికుల విషయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది అందరికీ విజేతమే. రాముల నాయక్ పత్రికా విలేకరుల సమావేశంలో ఇచ్చిన ప్రకటనపై ఓరియంట్ సిమెంట్ కార్మిక శక్తి సంఘం యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల తిరుపతి రెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం పత్రికల వారికి ఇచ్చిన ప్రకటన ద్వారా ఈ విషయాలను వెల్లడించారు. 2014 సంవత్సరం నుండి 2019 సంవత్సరం వరకు ఐదు సంవత్సరాలు రాములు నాయక్ యూనియన్ ప్రెసిడెంట్ గా కొనసాగారని అన్నారు. అతనే రెండు సంవత్సరాలకు ఒకసారి ఎలక్షన్ జరగాలి కానీ ఇప్పుడు ఉన్న యూనియన్ ఐదు సంవత్సరాల నుండి కొనసాగుతుందని కార్మికుల పక్షాన తెలిసిన నాయకుడు కార్మికుల పైన ప్రేమ ఉంటే కర్మాగారానికి వచ్చి కార్మికులను పలకరించారని అన్నారు. కార్మికుల పక్షాన మాట్లాడాలి కదా ఎలక్షన్ సమయంలో రావడం కార్మికులకు అబద్ధపు మాటలు చెప్పడం 2019 సంవత్సరంలో మాజీ కార్మిక నాయకుడు రాముల్ నాయక్ 9 ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు.40 సంవత్సరాల చరిత్రలో ఎవరికి కూడా ఇటువంటి తీరిపోయేని కార్మికులు ఇంతటి మెజార్టీ ఇచ్చారంటే రాముల నాయక్ ఎటువంటి చట్టాలు తెలిసిన నాయకుడు మీరే ఆలోచించండి అని అన్నారు. ఇప్పుడున్న గుర్తింపు సంఘం అధ్యక్షులు రామ్మోహన్ రావు చేసినటువంటి పనులు ఎలా ఉన్నాయో చూడండి.%శ్రీ% కర్మగారంలో సన్ ఎంప్లాయిమెంట్ 50 మందికి చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఎప్పుడూ లేనటువంటి విధంగా మహిళలకు ఉద్యోగం ఇప్పించడం జరిగిందన్నారు వారికి ఇచ్చిన లిఖితపూర్వ కాగితాలకు అనుగుణంగా వారం రోజుల్లోనే ఉద్యోగంలోకి తీసుకోవడం జరిగింది అన్నారు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ ఉద్యోగం ఇప్పించామన్నారు. కార్మికులు నివసించేందుకు 68 మందికి సౌకర్యం ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో లోడింగ్ కార్మికులకు 26 హాజరు దినాలు ఇప్పించామని రాముల నాయక్ అంటున్నాడు వాటి వల్ల కార్మికులకు బాగా నష్టం జరిగిందని పేర్కొన్నారు ఒకప్పుడు లోడింగ్ కార్మికులు నెలకు 30 నుండి 40 రోజులు పని దినాలు దొరికేవని కార్మికులు ఎక్కువ మని దినాలు చేసే వారిని యాజమాన్యం ఆలోచించి రాములు నాయక్ తో మాట్లాడగా 40 రోజుల నుండి 26 రోజుల పని దినాలను ఇప్పించి అగ్రిమెంట్ చేయించారు. చట్టాలు తెలిసిన నాయకుడు రాము నాయక్ దయ్యాలు వేదాలు చెప్పినట్టుగా ఉందని అన్నారు. ఎటువంటి పక్షపాతం లేకుండా 200 మంది కార్మికులకు పదోన్నతి కల్పించామని. కమ్యూనిటీ హాల్ దగ్గర నాన్ వెజ్ భోజనాల కోసం షెడ్డు మంజూరు చేయించడం జరిగిందని. డి ఏవి స్కూల్ సీబీఎస్సీ సిలబస్ కోసం కొత్త బిల్డింగ్ మంజూరు చేయించడం జరిగింది. వేజ్ బోర్డు కార్మికుల కోసం కొత్తగా 64 మంది కార్మికులకు ఎఫ్ టైప్ క్వార్టర్స్ కటింగ్ చేయడం పాత పాటలు మేజర్ రిపేరు చేయించి ఉన్నతమైన వసతులు కల్పించామని అన్నారు. కర్మాగారంలో శిక్షణ పొందుతున్న కార్మికుల జీతం 4000 ఉండగా పదివేల వరకు పెంచడం జరిగిందని పెంచడం జరిగిందన్నారు.యూనియన్ కమిటీ సభ్యులు వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ తిరుపతిరెడ్డి ,వడ్లూరి మల్లేష్ ,ఏ శ్రీనివాస్ ఎస్ సూరు, జంగు ,బి రమణారెడ్డి ఉన్నారు యూనియన్ మెంబర్స్ ఎస్ ప్రవీణ్ కుమార్, బి రాజేశ్వర్ రెడ్డి, జక్కుల మధు, జక్కుల రమేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలి..

- సెయింట్ మేరీస్ కరెస్పాండెంట్ శౌరెడ్డి



**సుల్తానాబాద్, జూలై 13( పిసిడబ్ల్యూ న్యూస్):**మనదేశం ముఖ్యంగా వ్యవసాయ ఆధారిత దేశం అని, విద్యార్థులు విద్యార్థి దశ నుండే వ్యవసాయం పై అవగాహన కలిగి ఉంటే ముమ్ముందు ఎన్నో నూతన ఉత్పత్తులకు కారణ భూతులవుతారని సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ కరెస్పాండెంట్ హెచ్ఎం ఫాదర్ కాసు శౌరెడ్డి పేర్కొన్నారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలోని పొలాలలో ఫాదర్ శౌరెడ్డి, ఉపాధ్యాయినిలు రజిత, జవేరియా ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఒక రైతు వరి ధాన్యం పండించడానికి అవలంభించే పద్ధతులను స్వయంగా విద్యార్థులకు వివరిస్తూ వారితో పంటపొలాలలో పొలంపనులు చేయిస్తూ అవగా హనకల్పించారు. ఈ సందర్భంగా ఫాదర్ శౌరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రపంచానికి వెన్నెముక వంటివారని, రైతును రాజు అనేకంటే చక్రవర్తి అని సంభోధిస్తే సరైన పిలుపు అని అన్నారు. వ్యవసాయం చేస్తూ రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులు, నీటి ఎద్దడి, చీడపీడలు అన్నారు. జూలై నెలలో వర్షాలు కురిసి నప్పుడు వంటలు వేస్తారని, వర్షాలు బాగా కురుస్తే పంటలు బాగా పండుతాయని లేని ఎడల ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. వర్షానికి ప్రత్యామ్నాయంగా బోరుబావులు, కెనాల్ వాటర్, బావుల పైన ఆధారపడతారన్నారు. తమ పిల్లలను చదివించడంకోసం రైతులు పొల్లాల్లో పడుతున్న కష్టాలను కళ్లారా చూపించడం ముఖ్యఉద్దేశమన్నారు. అతేకాకుండా విద్యార్థులు చదువుల్లోడాక్టర్, ఇంజనీర్, లాయర్ అన్న అతికొద్ది కోర్సులనే కాకుండా వ్యవసాయం పై కూడా ఆసక్తి కలిగి ఉంటే ముమ్ముందు ప్రత్యామ్నాయ మార్గాలు – ఆలోచించి గొప్ప వ్యవసాయ సైంటిస్టుగా ఎదిగి రైతులకు అండగా నిలుస్తారన్న సదుద్దేశంతోనే నేటి కార్యక్రమం చేపట్టామని ఇందుకు సహకరించిన రైతులకు, ఉ పాధ్యాయినిలకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# అల్లిపూర్ గ్రామంలో ఫీవర్ సర్వే

- వైద్య ఆరోగ్యశాఖ జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్...



**సుల్తానాబాద్: జులై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** సుల్తానాబాద్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో జ్వరంతో ఎక్కువమంది బాధపడుతూ ఉండడంతో స్పందించిన వైద్య ఆరోగ్యశాఖజిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఐదు టీములతో గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్,ఫీవర్ సర్వే నిర్వహించారు.నీరు నిలువ ఉన్న ప్రదేశాలను గుర్తించి అక్కడ ఆయిల్ బాల్స్,దోమలు ఎక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి అక్కడ ఫాగింగ్ చేయడం జరిగిందని అన్నారు. సోమవారం గ్రామంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందితెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ ప్రమోద్ కుమార్,సీజనల్ వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంపీఓ ఫయాజ్ అలీ, ఆరోగ్య శాఖ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఆశలు పాలుగోన్నారు.

# కూడా ఛైర్మన్ ఇనగాలను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సంగెం మండల నాయకులు



**సంగెం, జులై 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** కుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి ని శనివారం రోజు సంగెం మండల నాయకులు తన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూలె బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కూడా చైర్మన్ ను కలిసిన వారిలో మండల కాంగ్రెస్ నాయకులు కందగట్ల నరహరి, గుమ్మడి హరిబాబు, కాగితాల జగన్నాథాచారి, కావటి వెంకటయ్య, మెట్టుపెల్లి మల్లయ్య దండ నరేష్, మునుకుంట్ల మోహన్, గోపతి రాజకుమార్ ఉన్నారు.

# విష జ్వరంతో బాధపడుతున్న ప్రజలను పరామర్శించిన నల్ల



**సుల్తానాబాద్: జూలై 13: (పిసిడబ్ల్యూ న్యూస్):**సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట అల్లీపూర్ గ్రామస్థులు విష జ్వరాలతో బాధపడుతున్న తరుణంలో స్థానిక సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల మనోహర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ తో మాట్లాడి వారి బాగోగులు చూడాలని,గ్రామంలో పూర్తిస్థాయిలో శానిటేషన్ నిర్వహించాలని,ఆ గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించాలని లేని పక్షాన రెండు రోజుల వ్యవధిలో తాను ప్రైవేట్ ఆసుపత్రి వారి సహకారంతో అదే గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహిస్తానని నల్ల మనోహర్ రెడ్డి తెలిపారు.

# నార్సింగిలో తుపాకీ మిస్ ఫైర్.. బెడ్రూంలోకి దూసుకెళ్లిన బుల్లెట్

**హైదరాబాద్,జూలై 13: (పిసిడబ్ల్యూ న్యూస్):** నార్సింగి పరిధిలోని బైరాగిగూడలో ఊహించని ఘటన చోటు చేసుకుంది. ఆర్క్ అద్వైత అనే అపార్ట్‌మెంట్‌లోకి బుల్లెట్ దూసుకెళ్లింది. ఆ అపార్ట్‌మెంట్‌లోని ఐదో అంతస్తులో ఉన్న ఓ ఇంటి బెడ్రూంలోకి బుల్లెట్ దూసుకెళ్లడంతో ఇంట్లో ఉన్నవారంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బుల్లెట్ వేగానికి కిటికీ అద్దం పగిలిపోయింది. అయితే ఆ సమయంలో బెడ్రూంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.ఇంటి యజమానుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. బెడ్రూంలో పడ్డ బుల్లెట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆర్మీ ఫైరింగ్ రేంజ్‌లో ఆర్మీ జవాన్లు ఫైరింగ్ చేస్తుండగా తుపాకీ మిస్ ఫైర్ అయింది. ఆ బుల్లెట్ ఆర్క్ అద్వైత అపార్ట్‌మెంట్ ఐదో అంతస్తు లోని బెడ్రూంలోకి దూసుకెళ్లినట్లు పోలీసులు నిర్ధారించారు.

# గ్లామర్ డోస్ పెంచిన నయనతార..

బాలీవుడ్ వెళ్లిన తర్వాత ఎవరైనా అక్కడి కల్చర్‌కు అలవాటు పడాల్సిందే. అలా కాదు.. మేం ఇలాగే ఉంటాం.. మాలాగే ఉంటాం అంటే అక్కడ కుదరదు. నయనతార కూడా దీనికి మినహాయింపేమీ కాదు.జవాన్ తర్వాత ఈమెకు కూడా బాలీవుడ్ గాలి సోకింది. దాంతో ఎప్పుడూ లేనిది ఫోటోషూట్స్ కూడా చేస్తున్నారు నయన్. మరి ఈమెలో వచ్చిన మార్పుకు కారణమేంటి..? సాధారణంగా మూవీ ప్రమోషన్స్‌కు మాత్రమే కాదు.. ఫోటోషూట్స్‌కు కూడా దూరంగానే ఉంటారు నయనతార.బాలీవుడ్ వెళ్లిన తర్వాత ఎవరైనా అక్కడి కల్చర్‌కు అలవాటు పడాల్సిందే. అలా కాదు.. మేం ఇలాగే ఉంటాం.. మాలాగే ఉంటాం అంటే అక్కడ కుదరదు. నయనతార కూడా దీనికి మినహాయింపేమీ కాదు. జవాన్ తర్వాత ఈమెకు కూడా బాలీవుడ్ గాలి సోకింది.దాంతో ఎప్పుడూ లేనిది ఫోటోషూట్స్ కూడా చేస్తున్నారు నయన్. మరి ఈమెలో వచ్చిన మార్పుకు కారణమేంటి..? సాధారణంగా మూవీ ప్రమోషన్స్‌కు మాత్రమే కాదు.. ఫోటోషూట్స్‌కు కూడా దూరంగానే ఉంటారు నయనతార.ఎంత పెద్ద హీరోతో నటించినా కూడా ప్రమోషన్స్ వైపు చూడరు. ఎక్కడివరకో ఎందుకు.. జవాన్ ప్రమోషన్స్‌లోనూ



నయన్ కనిపించలేదు. దాంతో బాలీవుడ్ వెళ్లినా.. నయన్ పద్ధతులు మార్చుకోలేదని అర్థమైంది.కానీ తనకు అలవాటు లేని ఫోటోషూట్స్‌పై ఫోకస్ చేసారిప్పుడు. తాజాగా నయనతార ఫోటోషూట్ వైరల్ అవుతుంది. చాలా రోజుల తర్వాత హీట్ పెంచేసారు నయన్. అసలు ఈ మధ్య ల్లో కూడా గ్లామర్ షోకు దూరంగా ఉన్నారు ఈ సీనియర్ హీరోయిన్.పూర్తిగా లేడీ ఓరియెంటెడ్ లకు పరిమితమైపోయారు. జవాన్‌లోనూ పెద్దగా గ్లామర్ షో చేయలేదు నయన్. కానీ జవాన్ తర్వాత నయన్ 2.0 కనిపించారు. మెల్లగా డోస్ పెంచేస్తున్నారు.ఉన్నట్లుండి నయనతార ఇలా రెచ్చిపోవడం వెనక రీజన్ బాలీవుడ్ అని అర్థమవుతుంది. జవాన్ తర్వాత అక్కడ్నుంచి ఆమెకు ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. అంతేకాదు.. కు 15 కోట్లు ఆఫర్ చేస్తున్నారు నిర్మాతలు.ఇప్పటికే అక్కడి పెద్ద ప్రొడక్షన్ హౌజ్‌ల నుంచి పిలుపొచ్చింది నయనతారకు. బాలీవుడ్‌లో సెటిల్ అవ్వాలంటే ఈ మాత్రం హీట్ పెంచక తప్పదని ఫిక్సైపోయారు ఈ భామ.






## రూ.1000 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టిన 'కల్కి'.. చరిత్ర సృష్టించిన ప్రభాస్

ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రెబెల్ స్టార్ ప్రభాస్ సరికొత్త చరిత్ర సృష్టించారు. తాజాగా ప్రభాస్ హీరోగా నటించిన సినిమా 'కల్కి' ప్రపంచ వ్యాప్తంగా రూ.1000 కోట్ల కాసుల వర్షం కురిపించింది.బాహుబలి సినిమా తర్వాత మరోసారి వెయ్యి కోట్ల సినిమా చేసిన ఇండియన్ స్టార్‌గా ప్రభాస్ రికార్డ్ సృష్టించారు. జూన్ 27న విడుదలైన కల్కి మూవీ కేవలం 14 రోజుల్లో బాక్సాఫీస్ వద్ద బద్దలు కొట్టింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.1002 కోట్లు రాబట్టింది. దీంతో వెయ్యి కోట్లు సాధించిన 7వ సినిమాగా ప్రభాస్ కెరీర్‌లో రెండవ సినిమాగా కల్కి నిలిచింది. ఓవర్సీస్‌లో 17 మిలియన్ డాలర్స్ పైగా వసూళ్లు అందుకున్న కల్కి సినిమా బాలీవుడ్ లోనూ కాసుల వర్షం కురిపించింది. ఈ మూవీ ఏపీ, తెలంగాణలోనూ భారీ స్థాయిలో వసూళ్లు రాబట్టింది. అయితే ఈ కల్కి సినిమా సాధించిన సక్సెస్ ప్రభాస్‌పై రాబోయే సినిమాలపై మరింత హైప్ క్రియేట్ అవుతోంది. ప్రస్తుతం ప్రభాస్ మారుతి డైరెక్షన్‌లో రాజా సాబ్, ప్రశాంత్ నీల్ తో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, హను రాఘవపూడితో ఓ సినిమా చేస్తున్నారు.

## ఐశ్వర్యకు సారీ చెబుతా: ఇమ్రాన్ హష్మీ



**ముంబయి:** హీరో, విలన్, సహాయ నటుడు.. పాత్ర ఏదైనా సరే తనదైన నటనతో బాలీవుడ్‌లో పేరు సొంతం చేసుకున్నారు నటుడు ఇమ్రాన్ హష్మీ . తాజాగా ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన కెరీర్ పరంగా వచ్చిన విమర్శలపై స్పందించారు.ఐశ్వర్య రాయ్‌తో ఉన్న వివాదం గురించి మాట్లాడుతూ ఆమె అంటే తనకెంతో ఇష్టమన్నారు."2014లో ప్రసారమైన కాఫీ విత్ కరణ్ షోలో ఐశ్వర్యరాయ్‌ని ఉద్దేశించి నేను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఐశ్వర్యను ప్లాస్టిక్ అని కామెంట్ చేశా. అవి కేవలం సరదాగా అన్న మాటలు మాత్రమే. కొంతమంది నా వ్యాఖ్యలను తప్పుబట్టి వివాదమయ్యేలా చేశారు. అందుకు ఎంతో బాధపడుతున్నా. ఆమె అంటే గౌరవం ఉంది. నటుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కొత్తలో ఐశ్వర్యను ఒక్కసారైనా చూడటం కోసం ఆమె కారవాన్ చుట్టూ తిరిగా. షోలో భాగంగా నేను చేసిన వ్యాఖ్యల వల్ల ఆమె బాధపడి ఉంటే క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నా" అని ఇమ్రాన్ అన్నారు.అనంతరం అమీషా పటేల్ గురించి మాట్లాడుతూ.. "గోవిందా తర్వాత 'యే జిందగీ కా సఫర్'లో నటించే అవకాశం నాకు వచ్చింది. ఆ సమయంలో నేను యాక్టింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నా. చిత్ర రచయిత మహేశ్‌భట్ ధైర్యం చెప్పగా యాక్ట్ చేయడానికి అంగీకరించా. ఆ పాత్రకు న్యాయం చేయలేనని నటి పటేల్ భావించారు. చిత్రబృందానికి అదే విషయం చెప్పి ప్రాజెక్ట్ నుంచి తప్పించారు. అప్పుడు ఆమెపై కోపం వచ్చింది. కానీ, ఇప్పుడు తలచుకుంటే ఆమె ఆలోచన సరైనదేననిపిస్తుంది" అని తెలిపారు.

## రంగంలోకి దిగిన మంచు విష్ణు..


### - యూట్యూబ్ ఛానళ్లపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ చర్యలు



యూట్యూబ్ ట్రోలర్స్‌పై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఫోకస్ పాట్టింది. వాళ్లపై డార్క్ కామెడీ చేస్తున్న ట్రోలర్స్ అకౌంట్స్‌ని యూట్యూబ్ సహకారంతో మూవీ అసోసియేషన్ డిలీట్ చేయిస్తుంది.వాళ్లపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోమంటూ మూవీ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు ఇప్పటికే వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల చిన్న పిల్లల పై యూట్యూబ్ లో అసభ్యకరంగా మాట్లాడుతూ వీడియోలు చేసిన ప్రవీణ్ హనుమంతు అనే వ్యక్తి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తండ్రి కూతురు బంధం పై పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తూ పైశాచిక ఆనందాన్ని పోతున్న ప్రవీణ్ హనుమంత్ పై సామాన్యుల దగ్గర నుంచి సినీ సెలబ్రిటీల వరకు అందరూ మండిపడుతున్నారు. ఈ విషయం పై మంచు విష్ణు మాట్లాడుతూ.. ఇలాంటి దారు ణాలు సోషల్ మీడియాలో ఎక్కువవాడుతున్నాయి. ఇలాంటివాటిని కట్టడి చేయాలి అని అన్నారు. అలాగే వాళ్ళ పై కూడా కొంతమంది పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారు. అలాంటి వారికి 48 గంటలు టైం ఇస్తున్న అని విష్ణు వార్నింగ్ ఇచ్చారు.ఈ క్రమంలో ఐదు యూట్యూబ్? ఛానళ్లపై మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ చర్యలు తీసుకుంది. నటీనటులపై అసభ్యంగా దుష్ప్రచారం చేస్తున్న ఐదు యూట్యూబ్ ఛానళ్లను మూవీ అసోసియేషన్ టెర్మినేట్ చేసింది. ఇది ప్రారంభం మాత్రమే అంటూ.. యూట్యూబర్‌లకు మా హెచ్చరికలు పంపింది.రెండ్రోజుల క్రితం వాళ్లపై అసభ్యంగా ట్రోలింగ్ వీడియోలు చేస్తున్న ట్రోలర్లకి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు మంచు విష్ణు. మహిళలను అత్యంత జుగుప్సాకరంగా వర్ణించడం ఏ మాత్రం సమర్థనీయం కాదని మంచు విష్ణు తేల్చి చెప్పారు. నటీనటులపై అసభ్యకర వీడియోలు, మీమ్స్ చేస్తున్న వారి అకౌంట్లను 48 గంటల్లో డిలీట్ చేయాలంటూ వార్నింగ్ ఇచ్చిన విష్ణు ఇప్పుడు ఆయనే స్వయంగా యాక్షన్‌లోకి దిగారు. సినీ ఇండస్ట్రీపై ట్రోల్స్ చేస్తున్న పలు ఛానల్స్‌ని యూట్యూబ్ సహకారంతో టెర్మినేట్ చేయిస్తున్నారు.


## అంబానీ పెళ్లిలో 160 ఏళ్ల నాటి చీర ధరించిన అలియా..

ప్రపంచ కుబేరుడు, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ, నీతూ అంబానీల చిన్న కుమారుడు అనంత్ అంబానీ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. జూలై 12న అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహ వేడుక అట్టహాసంగా జరిగింది. ముంబైలోని జియో వరల్డ్ సెంటర్?లో జరిగిన ఈ వివాహ వేడుకలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ సెలబ్రెటీలు, సౌత్, నార్త్ స్టార్స్ హాజరయ్యారు. ఇక ఈ వేడుకలో బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ రిఫ్రెష్ లుక్ లో కనిపించి ఆశ్చర్యపరిచింది. ప్రపంచ కుబేరుడు, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ, నీతూ అంబానీల చిన్న కుమారుడు అనంత్ అంబానీ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. జూలై 12న అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహ వేడుక అట్టహాసంగా జరిగింది.



## చిక్కుల్లో శ్రీ లీల.. బాలీవుడ్ నెపొటిజమే కారణమా..?

టాలీవుడ్ సెన్సేషనల్ బ్యూటీ శ్రీ లీలా తనదైన నటన, అందం, డ్యాన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. అతి తక్కువ సమయంలోనే టాలీవుడ్ స్టార్ హీరో బాలకృష్ణ, మహేష్ బాబు, రవితేజ లాంటి స్టార్ హీరోలా సినిమాల్లో అవకాశాలు దక్కించుకుని సెన్సేషనల్ బ్యూటీగా..భారీ క్రేజ్‌ను సంపాదించుకుంది. అయితే ఇండస్ట్రీలో అవకాశాలు వచ్చినంత త్వరగా.. ఫ్లాప్‌లు కూడా రావడంతో అమ్మడు కాస్త వెనుకబడింది. ఈ క్రమంలో శ్రీ లీల బాలీవుడ్ పై కన్నేసిందంటూ వార్తలు వినిపించాయి. బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి ఓ రొమాంటిక్ సినిమాలో సెకండ్ లీడ్ గా నటించే అవకాశాన్ని అందుకుందని.. గత కొంతకాలంగా వార్తలు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే.వరుణ్ ధావన్ బాలీవుడ్ టాలెంటెడ్ హీరోగా భారీ పాపులారిటి దక్కించుకున్నాడు. అలాంటి హీరో సరసన బాలీవుడ్ ఎంట్రీ అంటే అది నిజంగా అదృష్టమని చెప్పాలి. ఇక మన టాలీవుడ్ నుండి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన కీర్తి సురేష్, సమంతలు కూడా మొదట వరుణ్ ధావన్ సరసన నటించే అవకాశాలు దక్కించుకుని.. బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చారు. ఇలాంటి సమయంలో శ్రీ లీల లైన్ క్లియర్ అయితే నిజంగా ఈ కాంబో బాగా వర్క్ అవుట్ అవుతుంది. అయితే ఇంతలోనే అమ్మడికి బాలీవుడ్ నేపటిజం అడ్డుపడుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. శ్రీలీలకు.. నటవరసురాలు అనన్య పాండే నుంచి గట్టి పోటీ ఎదురవుతుందట. సెకండ్ లీడ్ అయినా కానీ ధావన్ బోయ్ సరసన నటించే అవకాశం కోసం అనన్య పాండే తెగ ప్రయత్నిస్తుందని టాక్.అయితే టాలీవుడ్ లో స్టార్‌గా క్రేజ్ సంపాదించుకున్నా.. బాలీవుడ్ లో అమ్మడికి సంభంధాలు లేకపోవడంతో ఆమెకు మైనస్ అయింద..ని అదే టైంలో అనన్యకు ఇండస్ట్రీలో ఉన్న సంబంధాలు కలిసి రానున్నాయంటూ వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ గురించి చర్చించడానికి డైరెక్టర్ డేవిడ్ ధావన్, వరుణ్ ధావన్‌లతో ముచ్చటించిందని.. దీంతో శ్రీ లీలకు దక్కాల్సిన ఛాన్స్‌ను అనన్య పాండేకు ఇచ్చారంటూ సమాచారం. కాగా గతంలో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ అమ్మడు.. ఈ సినిమా ఫ్లాప్ కావడంతో ఊహించిన రేంజ్ లో సక్సెస్ అందుకోలేకపోయింది. ఇక ఈమె బాలీవుడ్ లో మంచి పేరున్న సీనియర్ నటుడు ఛుంకీ పాండే కుమార్తెగా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఇక కీర్తి సురేష్, సమంతలకు ఛాన్స్ ఇచ్చిన వరుణ్ దావన్ నెక్స్ట్ మూవీలో శ్రీలీలకు అవకాశం ఇస్తాడా.. లేదా.. తెలియాలంటే అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చేవరకు వేచి చూడాల్సిందే.





## 'భారతీయుడు 2' డే వన్ నైజాం కలెక్షన్స్





శంకర్ దర్శకత్వంలో కోలీవుడ్ స్టార్ హీరో కమల్ హాసన్ నటించిన 'భారతీయుడు 2' సినిమా జూలై 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా మిక్స్ టాక్ ని సొంతం చేసుకుంటుంది. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, ఈ సినిమా నైజాం రీజియన్‌లో మొదటి రోజున సుమారు 4.85 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో టిక్కెట్ రేట్లను పెంచడానికి చిత్ర బృందానికి అనుమతి ఇచ్చింది. ఈ చిత్రంలో సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, బాబీ సింహా, ఎస్‌జే సూర్య తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకి సంగీతం అందించారు. ఉదయనిధి యొక్క రెడ్ జెయింట్ ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మించారు.

## 'శివం భజే' రిలీజ్ డేట్ ఖరారు

అప్సర్ దర్శకత్వంలో అశ్విన్ బాబు ఒక ప్రాజెక్ట్ ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రానికి మూవీ మేకర్స్ శివం భజే అనే టైటిల్ ని లాక్ చేసారు.తాజాగా చిత్ర బృందం ఈ చిత్రం ఆగష్టు 1, 2024న విడుదల కానున్నట్లు సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసి ప్రకటించారు. ఈ సినిమాలో దిగంగనా సూర్యవంశీ కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రంలో హైపర్ ఆది, సాయి ధీన, తులసి తదితరులు నటిస్తున్నారు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహేశ్‌రెడ్డి మూలి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

